

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 29 నవంబర్ 2025 పేజీలు 8




# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## నూతన ఉత్పత్తుల తయారీపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మహిళా సంఘాల సభ్యులు నూతన ఉత్పత్తుల తయారీపై దృష్టి సారించి ఆర్థికంగా మరింత ముందుకు ఎదగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా నుండి సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న "భారతీయ కళా మహోత్సవ్"కు జిల్లా నుండి వెళుతున్న స్వయం సహాయక మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల ప్రత్యేక బస్సుకు ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. కళా మహోత్సవ్‌లో దేశంలోని వివిధ ప్రాంతా లలో తయారుచేసిన పలు రకాల ఉత్పత్తులను ప్రదర్శించడం జరుగుతుందని, అలాంటి స్టాల్స్ ను మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సందర్శించడం వల్ల విభిన్న ఉత్పత్తుల తయారీపై అవగాహన కలుగుతుందని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పొదుపు, ఆర్థిక అంశాలతో పాటు, సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అలాగే వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, వారి కట్టుబాట్లు, ఆచార ,వ్యవహారాలు తెలుసుకునేందుకు ఇది ఒక మంచి అవకాశం అని అన్నారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలు నూతన ఆలోచనలతో కొత్త ఉత్పత్తులను తయారు చేయడం పై దృష్టి సారించాలని తద్వారా మరింత ఆర్థికంగా ఎదిగే ఆకాశం ఉందని అన్నారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిపిఎంలు, ఏపీఎంలు, తదితరులు ఉన్నారు.

## పంచాయతీ ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరపాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** ఎన్నికల నిర్వహణ లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారుల పాత్ర చాలా కీలక మైనదని, పంచాయతీ ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరపాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం పోచంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...ప్రిసైడింగ్, ఓ పి ఓ అధికారులు గా ఉపాధ్యాయులను నియమించడానికి గల కారణం మీరు అందరూ చాలా నిబద్ధత, క్రమశిక్షణ తో పని చేస్తారని,అందువలన ఉపాధ్యాయులు ఇప్పటివరకు చాలా ఎన్నికలు విధులు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.ఈ శిక్షణ తరగతులకు హాజరు అయినా అందరూ పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం , సీల్ వేయడం బాగా ప్రాక్టీస్ చేయాలన్నారు.పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రంలో కూడా ఎన్నికల సామగ్రిని ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల కోసం వెళ్లిన సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన తర్వాత సిబ్బంది అందరూ కూడా అక్కడే ఉండాలని చుట్టూ పక్కల ఉన్న వాళ్ల ఇండ్లకి వెళ్ళొద్దని సూచించారు.పోలింగ్ సమయంలో అధికారులు అందరూ అలెర్ట్ గా ఉండాలి, ఎందుకంటే ఇక్కడ చాలా ఓటర్లు సర్పంచ్, వార్డు మెంబర్ కి రెండు ఓట్లు వెయ్యవలసి ఉంటుందని, (మిగతా వార్త 2వ పేజీలో)

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊ%శీ%జల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు. సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు. మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని (మిగతా వార్త 2వ పేజీలో)

## భారీగా తరలిస్తున్న మద్యం పట్టివేత..

### వాహనం సీజ్,ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**నూతనకల్,మేజర్ న్యూస్:** ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎస్ 08 ఈ వి 0179 నెంబర్ గల ఎర్టిగా వాహనంలో మండల కేంద్రంలోని శ్రీ సాయి బాలాజీ వైన్ షాపు నుండి 171 లీటర్ల వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం సీసాలను తరలిస్తుండగా పట్టుకున్నట్లు వారు తెలిపారు. మద్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి,తరలింపునకు పాల్పడిన గోపినేని మోహన్,గన్న సిద్ధార్థ లపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో మద్యాన్ని తరలించడానికి ప్రయత్నించినట్లయితే అలాంటి వారిపై కేసు నమోదు చేసుకొని చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## బుద్ధవనంలో విదేశీయుల సందడి



**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంలో శుక్రవారం విదేశీయుల సందడి నెలకొంది. అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ సందర్శనలో భాగంగా స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, ఫ్రాన్సిస్ దేశాలకు చెందిన బౌద్ధ విదేశీయుల బృందం సాగర్లోని తెలంగాణ టూరిజం విజయ విహార్ గెస్ట్ హౌస్ లో బస చేశారు. సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనాన్ని విదేశీయుల బృందం సందర్శించింది. దీనిలో భాగంగా మహా స్తూపం అంతర్భాగంలోని ఆచార్య నాగార్జున విగ్రహం చుట్టూ పరిక్రమలు చేశారు. అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను ను వెలిగించి ధ్యానం చేశారు.శుక్రవారం నాగర్జున కొండ మ్యూజియానికి సెలవు కావడంతో శనివారంనాడు ఈ బృందం నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించనుంది. శుక్రవారం బుద్ధ వనాని థాయిలాండ్ దేశానికి చెందిన వాట్ థాయ్ బోధగయ బౌద్ధ విహారానికి చెందిన బౌద్ధ మత గురువులు బుద్ధ వనాన్ని సందర్శించారు. వీరికి బుద్ధవనం అధికా రులు శాసన, రవిచంద్రులు బుద్ధవనం విశేషాలను తెలియచేసి బ్రోచర్లను అందజేశారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** అణగారిన వర్గాల అభ్యున్నతి తో పాటు సవసమాజ స్థాపన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలేఅని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మిర్యాలగూడ పట్టణం.రెడ్డి కాలనీలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే 135వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్త్రీలు విద్యావంతులు కావాలని భావించిన మొట్టమొదటి వ్యక్తి పూలే అని ఇతరులకు చెప్పేముందు తాను ఆదర్శంగా ఉండాలని తన భార్య సావిత్రిబాయి పూలే ను చదివించడంజరిగిందన్నారు. కుల వివక్షను ఎదిరించి బహుజనుల బతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరింపజేసిన క్రాంతిజ్యోతి,వెట్టి బతుకులలో తొలిపొద్దు మహాత్మ "జ్యోతిరావు ఫూలే"ను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారుఈ కార్య క్రమంలో బిఅర్ఎస్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్, ఎండి. మగ్దూం పాషా, ఎండి మాజీద్ ,ఎండి షోయబ్, పూనాటి లక్ష్మీనారాయణ, పెండ్యాల పద్మ, గుడిసె దుర్గాప్రసాద్, పశ్య శ్రీనివాస్ రెడ్డి, మన్నెం శ్రీనివాసరెడ్డి ,సందేశి ఆంజనేయరాజు, పెరుమాళ్ళ ధనమ్మ, ఎర్రమళ్ళ దినేష్, ఎండి ఇమ్రాన్ , జిడిఆర్ జానీ, హబీబ్ ,పద్మశెట్టి కోటేశ్వరరావు, బల్లెం అయోధ్య ,సాదినేని శ్రీనివాసరావు, వింజం శ్రీధర్, అంజయ్య, నర్రా ముకేశ్ చౌదరి, రెడ్డబోతు సంతోష్ రెడ్డి ,బొడ్డు నందకిషోర్ ,ఎలుగుబెల్లి నాగరాజు, తీరందాసు విష్ణు, ఐలేనిరామకృష్ణ ,నరేష్ ,మస్తాన్ ,దోనేటి సైదులు, కనకయ్య, ఈశ్వర చారి ,గంగుల బిక్షం యాదవ్, దైద వెంకటేష్, తేలుకుంట్ల శేఖర్ ,డివిపి సుబ్బారావు, ఆసి%బా%,రమావత్ చంటి నాయక్, నేరేళ్ళ శివ ,వడ్డేపల్లి శ్రీను ,నాంపల్లి ఏసు, గయాస్, ఫయాజ్ కోలా నాగరాజు , దైద నగేష్ , బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు వార్డు ఇంచార్జీ లు పట్టణ నాయకులు కార్యకర్తలు మహిళలు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి




**కోదాడ, మేజర్ న్యూస్:** క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని,ఓటమి చెందిన క్రీడాకారులు కుంగి పోకుండా తిరిగి సాధన చేసి విజేతలుగా నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. కోదాడ పట్టణంలోని సిసిఆర్ విద్యానిలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 19వ సిఎస్ఏ జాతీయ స్థాయి క్రీడా పోటీల విజేత లకు శుక్రవారం బహుమతులు అందజేసి మాట్లాడారు. జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించి సీసీ ఆర్ విద్యానిలయం కోదాడ కు జాతీయ స్థాయి లో వన్నె తెచ్చిందని కొనియాడారు. సిసి ఆర్ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తి నీ కలిగి ఉండడమే ప్రదానం అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది విద్యార్థులు స్పోర్ట్స్‌మీట్‌లో పాల్గొనడం అభినందనీయంఅన్నారు.జాతీయ స్థాయి క్రీడలకు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర లనుండి 29పాఠశాల ల నుండి 1,450మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ ఆల్ఫోన్సా, సిస్టర్ నక్షత్రం, సిస్టర్ శాంతా మేరీ, సిస్టర్ ఇరుదయం జూలియట్, సిస్టర్ విజయ ఫాదర్ ఫజోసాఫ్ రెడ్డి పాఠశాల హెచ్ఎం సిస్టర్ అన్ జ్యోతి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఎంఈఓ సలీం షరీఫ్,బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, తుమాటి నాగిరెడ్డి,లామ్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని మలుపు తిప్పిన 29 నవంబర్ 2009 కేసీఆర్ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నేడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రిన్స్ చౌరస్తా రైతు బజార్ ఎదురుగా నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం ప్రిన్స్ చౌరస్తాలో స్థల పరిశీలన చేసి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరుకావాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి



**హాలియా, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియాలోని సుందరయ్య భవన్ లో పెద్దవూర,తిరుమలగిరి సాగర్ పార్టీ మండల కమిటీల సంయుక్త సమావేశం ఎస్ కె బషీర్, వి పుల్లయ్య ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీతో పనిచేసే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డబ్బులు,మద్యం కులం మతం ప్రాంతం వివిధ ప్రలోభాలతో వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, పెద్దవూర మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, తిరుమలగిరి సాగర్ మండల కార్యదర్శి జటావత్ రవి నాయక్, ఇరు మండలాల నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, దంతాల నాగార్జున, జగదీష్, చాంద్ పాషా, బుర్రి సైదులు, దోరేపల్లి మల్లయ్య, పొదిల వెంకన్న, లచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ద

## ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మీసాల ఉప్పలయ్య

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కు చెందిన మీసాల ఉప్పలయ్య ను నియమిస్తూ, రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ శుక్రవారం నియామక పత్రాన్ని ఉప్పలయ్య కు అందజేశారు. తన నియామకానికి సహకరించిన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి రమణ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంచాల యాదగిరి, రాష్ట్ర యువసేన కో-ఆర్డినేటర్ కాసగల్ల రమేష్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చొల్లేడు సర్పంచ్ అభ్యర్థిగా గోదల శంకర్ రెడ్డి నామినేషన్

**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని చొల్లేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి గోదల శంకర్ రెడ్డి శుక్రవారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రా లను సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, యువజన సంఘాలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరపాలి

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన వారు రెండు ఓట్లు వేసేలా చుడాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ కూడా సమయానికి జరిగేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఈ ఎలక్షన్స్ లో మద్యాహ్నం రెండు గంటల నుండి మళ్లీ కౌంటింగ్ ప్రక్రియ మొదలు అవుతుందని, కాబట్టి చాలా జాగ్రత్త గా ఉండాలని అన్నారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం వెబ్ కాస్టింగ్ పరిధిలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్,ఎంపీడీవో భాస్కర్ గౌడ్ ,తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ ఏ పాల సత్యనారాయణ రెడ్డి,ప్రిసైడింగ్ అధికారులు,ఓ. పి. ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ

(మొదటి పేజీ తరువాయి)

కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 18,75,314/-

## సర్పంచ్ అభ్యర్థిగా తూర్పింటి కవిత



**చౌటుప్పల్,మేజర్ న్యూస్ :**మండల పరిధి పంతంగి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశం గ్రామ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొని మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.పార్టీ ప్రవేశపెడుతున్నా సంక్షేమ పథకాలు ప్రజలలోని తీసుకెల్లాలని కోరారు. కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర సెక్రటరీ బోయ రామచంద్రం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకట్, పబ్బు శ్రీకాంత్, మాజీ ఉపసర్పంచ్ బోయ అంబేద్కర్, కడగంచి జనార్దన్, వెంకటేష్, జాజుల అంజయ్య, చింతల దేవరాజు,దూడల అశోక్, మాధగోని అంజయ్య, పల్లె మల్లయ్య, బర్రె నర్సింహా, బోయ సంపత్, కడగంచి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

**గుండాల, మేజర్ న్యూస్:** నవంబర్ 29 శనివారందీక్షా దివాస్ ను పురస్కరించుకొని భువనగిరి రైతు బజార్ ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఉదయం 10 గంటలకు దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది . కావున ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,తాజా మాజీ ప్రజాప్రతి నిధులు పార్టీ కుటుంబ సభ్యులు యువజన విద్యార్థి తోపాటు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ గుండాల మండలం అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ కోరారు.

## పలు పాఠశాలల్లో వైద్య శిబిరాలు




**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**మండల పరిధి పీపల్ పహాడ్, ఎనగంటి తండా, అల్లాపురం దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు డాక్టర్ జయంత్, డాక్టర్ శివ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీరామ్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది,దివిస్ ప్రతినిధులు ఎస్ సాయికృష్ణ, జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చొల్లేడు సర్పంచ్ అభ్యర్థిగా జెనిగల ముత్యాలు నామినేషన్

**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని చొల్లేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జెనిగల ముత్యాలు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, మద్దతుతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు,కార్యకర్తలు యువజన సంఘాలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నిర్లక్ష్యం

## ఇబ్బందులు పడుతున్న రైతులు

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** ప్రభుత్వం రైతులు ఆరుగాలం పండించిన పంటను కొనుగోలు చేసి మద్దతు ధరను అందించాలని లక్ష్యంతో ఐకెపి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొందరు నిర్వాహకులు చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు.మాడ్గులపల్లి మండల కేంద్రంలో వేములపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సన్న కొనుగోలు చేయాలంటే బస్తాలను తిరుమల తీసి కలర్ వేసి ఆపై కాంటాలు వేయాలి. ఈ పనులన్నీ పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సిబ్బంది చేయాల్సి ఉండగా మాడ్గుల పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా సన్నధాన్యం కొనుగోలు చేయాలంటే బస్తాలను రైతులే తిరగలితీసి బస్తాలకు కలర్ వేయాలని నిర్వాహకులు జారీ చేస్తున్నారు. చేసేదేమీ లేక రైతులు నానా ఇబ్బందులు పడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చేయాల్సిన పనిని సైతం రైతులే చేస్తున్నారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ఇలాంటి సంఘటనలు



జరుగుతున్నప్పటికీ ఎవ్వరూ పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న దాన్ని కొనుగోలు కేంద్రం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గాయపడి నవ్యక్తులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్..



**మేజర్ న్యూస్, పీఏ పల్లి:** మండలం లోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం నాడు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, వీరమల్ల వెంకటమ్మ, నెర్మటి సీతారాం రెడ్డిలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాంసింగ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కలు గోవర్ధన్ రెడ్డివీరమల్ల పరమేశ నిర్మటి సతీష్ రెడ్డి మాజీ సర్పంచులు వెంకటరెడ్డి గోర్ల శ్రీనివాస్ పాండు నాయక్ ప్రభాకర్ రెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు బొలిగొర్ల కోటేష్ హనుమారెడ్డి దొడ్డి లక్ష్మయ్య శేఖర్ రెడ్డిగాలి ప్ సుధాకర్ రెడ్డి అక్బర్ ధర్మపురి శ్రీనివాస్ డీలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అరూరు వేములకొండ చిత్తాపురం పులిగిల్ల గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం స్థానిక ఎస్సై వి యుగేందర్ గౌడ్ పరిశీలించారు అనంతరం ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా గ్రామస్తులు సహకరించాలని అవగాహన కల్పించారు ఎన్నికలు శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు యువత ఎలాంటి గొడవల జోలికి ఎన్నికల సమయంలో వేలవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు, రైతులు



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో గల బిక్కేరు వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను శుక్రవారం గ్రామస్తులు, రైతులు అడ్డుకున్నారు. ఇసుక రవాణా తో తమ బావ ులు, బోర్లు అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు రైతులు అంబటి విజయకుమార్ కస్తూరి వీరస్వామి లెంకల వేణు, కొప్పుల శ్రీధర్ రెడ్డి సోమయ్య, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న నామినేషన్లు

**చిట్యాల, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ నామినేషన్లలో సర్పంచ్, వార్డు సభ్యులకు రెండవ రోజు శుక్రవారం సర్పంచులకు 21 వార్డు సభ్యులకు 56 మంది నామినేషన్లు వేసినట్లు 56 చిట్యాల ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి తెలిపారు. మండలం లోని 18 గ్రామా పంచాయతీలకు నామినేషన్ల కొరకు ఆరు క్లస్టర్ల కేంద్రాల ను ఏర్పాటు చేశామని అన్నారు. మొదటిరోజు రెండవ రోజు కలిపి సర్పంచ్ అభ్యర్థులు 50 మంది, వార్డ్ మెంబర్లుకు 77 నామినేషన్లు పత్రాలను అందజేశారని ఎంపీడీవో తెలిపారు.



## ఘనంగా పూలే వర్ధంతి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 138వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బయ్యని పిచ్చయ్య,అవిశెట్టి ఆవిలిమల్లు, ఎడ్ల నరేష్, పోన్నెబోయిన రమేష్, అన్నెపు వెంకట్, గనగాని నర్సింహ, బయ్యని రాజు, బాలెంల మధు, మందుల సురేష్, గుండు శ్రీను పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పూలే విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు మర్రి కమల్ నాథ్, లోడే రాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:**గుర్రంపోడ్ మండలం పోచంపల్లి , కొప్పోల్ గ్రామాలలో ఆ గ్రామ పోలీసు అధికారి మరియు గుర్రంపోడ్ ఎస్ఐ పసుపులేటి మధు పంచాయతీ ఎలక్షన్స్ ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయన్నారు. అందువలన సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమిం చే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ మధు హెచ్చరించారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళులు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిటిపిసిసి మెంబర్ మాజీ ఉమ్మడి నల్గొండ ప్లానింగ్ కమిటీ మెంబర్ తంగెళ్లపల్లి రవి కుమార్ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భట్టు రామచంద్రయ్య. ఓబీసీ సెల్సె అధ్యక్షుడు బెండ శ్రీకాంత్. కౌన్సిలర్ నజిమసలాఉద్దీన్.రఘు బాబు. వస్తుపులా .తాహేర్.బాలయ్య.వస్తుపులా సాయి కిరణ్. గణేష్.శేఖర్. కమ్మ వెంకటేష్.తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రెసిడెంగ్ అధికారులశిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఎల్ భాస్కరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల అధికారులుగా ఉపాధ్యాయులను నియమించడానికి గల కారణం మీరందరూ చాలా నిబద్ధత క్రమశిక్షణతో పనిచేస్తారని ఉపాధ్యాయులు ఇప్పటివరకు చాలా ఎన్నికలలో నిర్వహించి విజయవంతగా పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ తరగతులకు హాజరైన అందరూ పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం సీల్ వేయడం బాగా ప్రాక్టీస్ చేయాలన్నారు పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రంలో కూడా ఎన్నికల సామాగ్రిని ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని తెలిపారు. వచ్చినవారు సర్పంచ్ వార్డ్ మెంబర్ కి రెండు ఓట్లు వేయవలసి ఉంటుందని వచ్చినవారు రెండు ఓట్లు వేసేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు ఓపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## కాయితి బచ్చిరెడ్డికి ఘన సన్మానం



**చింతపల్లి. మేజర్ న్యూస్:**చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కాయితి. బుచ్చిరెడ్డి (బి.ఎం.ఎస్) సికింద్రాబాద్ డివిజ నల్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు . దేవరకొండ బ్రాంచ్ ఎల్ఐసి మెంబర్లు హైదరాబాదులో జరిగిన సెంట్రల్ బాడీ సమావేశంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఇండియా ఈ సి మెంబర్ గా గున్న. రాంరెడ్డి , సౌత్ సెంట్రల్ జోనల్ జాయింట్ సెక్రటరీగా ఏర్పుల .శ్రీనివాస్ యాదవ్ ,ఈ సి మెంబర్ సిహెచ్. రంగయ్య ,సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు గా కాయితీ .బుచ్చిరెడ్డి ని, వైస్ ప్రెసిడెంట్ గా సపవట్ .నిరంజన్, డివిజన్ ఈ సి మెంబర్ గా వై వెంకట్ రెడ్డి, దేవరకొండ బ్రాంచ్"బి ఎ ల్ ఐ ఏ స్ (బి ఏం ఎస్ )అధ్యక్షులు ఇమ్మడి. భద్రయ్య, ప్రధాన కార్యదర్శి మద్దెల. వెంకటయ్య, కోశాధికారి బాణావత్ బద్య నాయక్, ఆర్గనైజర్ సెక్రెటరీగా కొడిదల .దశరథ మాల్ (ఎస్ ఓ ) అధ్యక్షులు షేక్ అబ్దుల్ సలీం , ముఖ్య సలహాదారులుగా బెజవాడ. శేఖర్, గుర్రం గెలవయ్య కార్యదర్శులుగా శివ యాదగిరి, కటికర్ల పర్వతాలు, మంత్య నాయక్, పాల్గొన్నారు.

# కోదాడ కోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ నూతన కోర్టు పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను,కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం నాడు కోదాడ కోర్టు నూతన భవన పెండింగ్ బిల్లులు 5 కోట్లు విడుదల అయిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఆర్ అండ్ బి అధికారులు, భవన నిర్మాణ కాంట్రాక్టర్ ను పిలిచి బిల్డింగ్ ప్రోగ్రెస్ రిపోర్టు ఇవ్వాలని, ఏ రోజుకు ఆ రోజు పనులు, వారం వారం పనులు ఎంతవరకు జరుగుతున్నాయో రిపోర్టు ఇవ్వాలని, బిల్డింగ్ నిర్మాణ మ్యాప్ ను ప్రదర్శించాలని ఆదేశించారు. పెండింగ్ లో బిల్లు 5 కోట్ల రూపాయలు విడుదల అయినందున పనులు వేగం చేయాలన్నారు.4 కోర్టుల బిల్డింగ్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తామని, కోర్టు నిర్మాణం పూర్తి అయ్యేవరకు ప్రతి బిల్లు ఆపకుండా చూస్తానని,పనులు కూడా ఏకకాలంలో చేయడానికి ఎక్కువమంది లేబర్ ను పెట్టి పనులు చేయించాలన్నారు. కోదాడ కోర్టులో న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు న్యాయస్థానం కావాలని, మోతె మండలాన్ని కోదాడ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించేలా ఎమ్మెల్యే చొరవ చూపాలని ,కోర్టులో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శిరామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,సీనియర్ న్యాయ వాదులు మేకల వెంకట్రావు, నాగుబండి కృష్ణమూర్తి, ఈదుల కృష్ణయ్య, సిలివేరు వెంకటేశ్వర్లు,కె.ఎల్.ఎన్. ప్రసాద్, సహాయ కార్యదర్శి నయీమ్, కోశాధికారి కోదూరు వెంకటేశ్వర్లు,బండారు రమేష్ బాబు, వి.ధనలక్ష్మి, హుస్సేన్, నవీన్,చలం,కె.మురళి,గట్ల నర్సింహారావు, సంపేట సుధాకర్, రహీం,బెల్లంకొండ గోవర్ధన్,సీతారామరాజు,దావీదు, మిర్యాల మంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ



నేరేడుచర్ల, మేజర్ న్యూస్: కోదాడ డివిజన్ డిఎస్పీగా కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్. శ్రీనివాసరెడ్డి శుక్రవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను,సీసీ కెమెరాల పనితీరును ఎస్సై రవీందర్ ను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల సరఫరా వంటి విషయాలపై పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## టీఎస్ యుటిఎఫ్ విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలి



**చింతపల్లి,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలో జరుగుతాయని ఈ సమావేశాల ప్రారంభ సభకు ఉపాధ్యాయులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి .కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు విజయవంతం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశాలకు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి. నర్సిరెడ్డి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా .రవి , రాష్ట్ర ఉపాధ్యక్షులు కె .జంగయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతారు. విద్యారంగా పరిణామాలు, ఉపాధ్యాయుల సమస్యలు-పరిష్కార మార్గాలు లక్ష్యంగా సమావేశాలు కొనసాగుతాయన్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ,హేమ, భాగ్యలక్ష్మి, సుమలత,సువర్ణ, అన్నపూర్ణ,తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకి నివాళులు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఎంఆర్ పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ మాట్లాడుతూ సామాజిక వైతాళికుడు మానవాళి చేత మహాత్మా అని పిలిపించుకున్నసంఘసంస్కర్త. అన్యాయాలను ఆధిపత్యాన్ని ఎదిరించి అట్టడుగు వర్గాలను అక్కున చేర్చుకొని అక్షరయుద్ధం నడిపిన మహాత్ముడన్నారు. ఈకార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య ,బండారు రవివర్ధన్, సిర్పంగా శివలింగం, పడిగల ప్రదీప్, అందే సాయి ,లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన గుర్రాల లక్ష్మారెడ్డి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే,,డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య సమక్షంలో బొమ్మలరామారం మండల కేంద్రానికి చెందిన గుర్రాల లక్ష్మ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు..ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

## వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ వి శశి కుమార్ కోరారు. ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్, శ్రీనివాస్, యుగేందర్,క్షేత్ర సహాయకులు భద్రాచలం, కర్ణాకర్ గౌడ్ రైతులు పులుసు ప్రహలద్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి త్రి వీలర్ వెహికల్ బహుకరణ



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** మండలంలోని జానల్ దిన్నె గ్రామానికి చెందిన కేశవరపు శ్రీనివాసచారికి బైక్ ప్రమాదం లో ఒక కాలు విరిగిపోయి వికలాంగుడిగా మంచానికి పరిమితమయ్యారు. కార్పెంటర్ వృత్తిపై ఆధారపడిన చారి పరిస్థితిని తెలుసుకొని బీఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ శుక్రవారం చారి ఇంటికి వెళ్లి త్రి వీలర్ వెహికిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ వికలాంగుడై మంచానికే పరిమితమైన నిరుపేద కార్పెంటర్ కు త్రీ వీలర్ వెహికల్ ను బహుకరించటం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ సంఘం అధ్యక్షుడు పూర్ణ చంద్రా రెడ్డి,లయన్స్ క్లబ్ మాజీ మండల అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి, మదూరి కార్తీక్, కర్రీ సతీష్ రెడ్డి, కర్రీ సూర్యనారాయణ రెడ్డి,యాడవెల్లి చంద్రయ్య,పల్లెపంగ నాగరాజు,ఆర్ ఎంపీ అరె శ్రీకాంత్,జుజ్జురి బుచ్చి బాబు, దారం వెంకన్న, పిలిప్, ఇంజమూరి శంకర్, షేక్ నాగుల్ మీరా,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగిన జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. పూలే సామాజిక తత్వవేత్త అని, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి అని నిత్యం స్ఫూర్తి ప్రదాత అని సమాజంలో కులపరమైన వివక్షతకు అన్యాయాన్ని రూపుమాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన ధీరుడు అని సామాజిక అసమానతల మీద అలుపెరిగిన పోరాటం చేసి అణ గారిన వర్గాల విద్యాభివృద్ధికై కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని ఆయన గుర్తు చేశారు.ఆయన చిత్రపటానికి నేరడుచర్ల మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య పూలమాల వేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు గుర్రం మార్కండేయ పిల్లలమర్రి పుల్లారావు బుడిగే చంద్రయ్య కాపర్తి శ్రీనివాస్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ చిట్టిపోలు శ్రీను ఎర్రమాద చంద్రమౌళి కొండ బాలకృష్ణ శ్రీనివాసచారి నామ రవి సట్టు వీరయ్య చింతకుంట్ల సైదులు పాల్గొన్నారు.

# హోమ్ గార్డ్ ఉపేంద్ర కుటుంబానికి చేయూత



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పోలీస్ స్టేషన్ లో హోంగార్డు గా విధులు నిర్వహిస్తున్న కూరెళ్ళ ఉపేంద్ర చారి గత నెలలో విధులలో ఉండగా ప్రమాదవశాత్తూ యాక్సిడెంట్‌లో మృతిచెందాడు. పోలీసు బృందం సిఐ, ఎస్సై, హోంగార్డ్స్ సహకారంతో ఒక లక్ష 47 వేల రూపా యలు ఉపేంద్ర చారి కూతురు ఆధ్యాశ్రీ పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేశారు. మృతుని భార్య కూరెళ్ళ శోభా కి డిపాజిట్ చేసిన పాస్ బుక్ లో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజ్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఉపేంద్ర చారి కుటుంబాన్ని ఆదు కుంటామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మల్లి కార్జున్,రాంబాబు,స్వామి,రమణ,హనుమంతరావు,నరసింహ,కవిత పాల్గొన్నారు.

## జీడిమడ్ల సైదులు నామినేషన్ దాఖలు

**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని చీకటి మామిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా జీడిమడ్ల సైదులు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.గ్రామ ప్రజలు ఆశీర్వదించి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆదర్శ గ్రామంగా మార్చుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల యాదయ్య వడ్డేపల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కబడ్డీ క్రీడలకు ఎంపికైన ఆలేరు విద్యార్థినులు



**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మాసాయిపేట గ్రామంలో జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ సీనియర్ బాలికల జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్లలో తొమ్మిదో తరగతి విద్యార్థినీలు కే.భార్గవి,పి.రేచల్,కే.అక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర కబడ్డీ క్రీడలకు ఎంపికయ్యారు.వీరు డిసెంబర్‌లో నల్లగొండ,కరీంనగర్ జిల్లాల్లో జరగ నున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడల్లో ఆలేరు మండలాన్ని ప్రాతినిధ్యం వహించ నున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మంజుల, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డిఅభినందించారు.

## పాలకూరి రమాదేవి నరసింహా నామినేషన్ దాఖలు



**మునుగోడు,మేజర్‌న్యూస్:** మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సా ధ్నానికి పాలకూరి రమాదేవి నరసింహ శుక్రవారం నామినేషన్ పత్రా లు రిట ర్నింగ్ అధికారి తాటి శ్రీని వాసులకు సమర్పించారు. ప్రజల సహకారం, ఆశీ ర్వాదంతో అభివృద్ధి మార్గంలో ముందు కు సాగుతానని పేర్కొన్నారు.

## నామినేషన్ పత్రాల స్వీకరణ



**నూతనకల్,మేజర్ న్యూస్ః** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాలలోని నూతనకల్ క్లస్టర్, ఎర్ర పహాడ్ క్లస్టర్ కేంద్రాలలో జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ జి.రవి శుక్రవారం పరిశీలించారు.నామినేషన్ పత్రాల స్వీకరణ లో ఎలాంటి తప్పిదాలు దొర్లకుం డా సరి చూసుకోవాలని అభ్యర్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసి ల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,ఎస్సై నాగరాజు,ఆర్వో అశోక్, పంచాయతీ కార్యదర్శులు సత్యవతి,వినోద,శర్మ,చలమయ్య ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జన్నాయికోడె సప్నగేష్



**ఆత్మకూర్ (ఎం) మేజర్ న్యూస్:** ఆత్మ కూరు గ్రామ కాంగ్రెస్ పార్టీసర్పంచ్ అభ్యర్థిగా జెన్నాయికోడె స్వప్న నగేష్‌ను తెలంగాణ ప్రభుత్వ విప్, శాసన సభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు బీర్ల ఐలయ్య ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షులు యాస లక్ష్మారెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహ చారి మాజీ ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య-భాస్కర్ పాల్గొన్నారు.

## పుట్టల అచ్చయ్య మృతదేహానికి నివాళులు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్ః** మిర్యాలగూడ నియోజవర్గ పరిధిలోని వేములపల్లి మండల కేంద్రం హరిజనవాడకు చెందిన పుట్టల అచ్చయ్య (65) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలో అచ్చయ్య మృదేహాన్ని సందర్శించి మృతద ేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులనుపరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, నాయకులు గుండెబోయిన లక్ష్మయ్య, దైద రాజు, పుట్టల సైదులు, పుట్టల శ్రీను,నకిరేకంటి కిషోర్, దైద ప్రేమ్, రజిని కుమార్, పగడాల చందు, జే.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాల పరిశీలన



**ఆత్మకూర్(ఎం) మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ లో బాగంగా పల్లెర్ల గ్రామంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన చౌటుప్పల్ ఏసీపీ పి.మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. ఎన్నికలు శాంతియు తంగా జరగాలని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.వారితో పాటు ఆత్మకూరు సీఐ హనుమంతు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై మండల పరిధిలోని బెండల పాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ వంగాల రామదాసు 20 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారిని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కొత్తగా బాధ్యతలు చేపట్టిన డి.ఎస్.పికి ఎర్నేని అభినందనలు



**కోదాడ,మేజర్ న్యూస్ః** కోదాడ డివిజన్ పోలీస్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లైటింగ్ ప్రసాద్,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ పోస్టర్ ఆవిష్కరణ




**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్రధాన గేటు వద్ద జరగబోయే దీక్ష దివస్ ఈనెల 29న కార్యక్రమం సందర్భంగా, ఎంజీ యూనివర్సిటీ బిఆర్ఎస్వీ నాయకులు దీక్ష దివస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మహాత్మాగాంధీ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో ప్రారంభమైన ఉద్యమమే తెలంగాణ రాష్ట్రం సాధన కు దారితీసింది. కెసిఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు వాడపల్లి నవీన్, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గాదె శివ, పోలగోని శివ, సిద్దు, మొహమ్మద్ సాదిద్, సమీర్, నితిన్, కౌశిక్, హర్షవర్ధన్ రెడ్డి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**పాలకీడు, మేజర్ న్యూస్ః** పాలకీడు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే ప్రజలకి అన్ని పథకాలు అందుతాయని బీఆర్ఎస్ నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత కనీసం ఒక్క పథకాన్ని కూడా సరైన పద్ధతిలో అమలు చేయకుండా ప్రజలని తీవ్ర స్థాయిలో ఇబ్బంది పెడుతుందని అన్నారుప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని ఏలుతున్న వ్యక్తి తెలంగాణ రాష్ట్రానికి పూర్తి వ్యతిరేకి అని ఆరోపించారు.నాడు జై తెలంగాణ అనని వ్యక్తి నేడు సీఎంగా ఉన్నాడని.. .తెలంగాణ నీటి వాటాన్ని అడ్డుకున్న వ్యక్తి ప్రస్తుతం రేవంత్ రెడ్డికి అడ్వైజర్ గా ఉన్నారని అన్నారు.ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పూర్తిస్థాయిలో వ్యతిరే కత ఎదురవుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, ఉపాధ్యక్షులు తాటికొండ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు మంద నాగయ్య, ఎస్టి సెల్ అధ్యక్షులు బండవత్ రామారావు, మహిళా అధ్యక్షురాలు ఉబ్బపల్లి మమత, షోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ, మాజీ మార్కెట్ డైరక్టర్ రామావత్ అశోక్,మరియు మండల నాయకులు. దైద సైదులు, బోగాలా వెంకట్ రెడ్డి, షేక్ నాగుల్ మీరా, లక్ష్మి నారాయణ, మునగల సైదిరెడ్డి, రూపావత్ రమేష్,సత్యనారాయణ రెడ్డి, కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# నామినేషన్లు ఆన్లైన్ చేయడంలో జాప్యం చేయొద్దు



మర్రిగూడ, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సర్పంచ్ నామినేషన్ అప్లికేషన్ తెలంగాణ ఈ పంచాయతీ పోల్ ఆన్లైన్ చేయడంలో జాప్యం చేయొద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలో సరంపేట, శివన్నగూడ ,మర్రిగూడ నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అభ్యర్థులకు కల్పించిన సేవలు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. రిజర్వేషన్లను కల్పించిన వారికి కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ,మహిళా అభ్యర్థుల కోసం ప్రత్యేక సహాయ డెస్క్ ఏర్పాటు, నామినేషన్ కేంద్రంలో డిజిటల్ క్లాక్ ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మర్రిగూడ కేంద్రంలో మూడు అప్లికేషన్లు రాగా రెండు మాత్రమే ఆన్లైన్ చేయడంతో అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. చెక్ లిస్టులను నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం, వికలాంగుల కోసం ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేసుకోవాలని ,ప్రతి అభ్యర్థి గౌరవంగా ఇబ్బందిలేకుండానామినేషన్ దాఖలు చేయగల వాతావరణ కల్పించాల్సిన బాధ్యత ఉందనిఅన్నారు.శివన్నగూడ ముంపు గ్రామాలకు సంబంధించి స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇంటి పన్ను మినహాయింపు ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో మునయ్య, మండల పంచాయతీ అధికారి రవికుమార్, మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి, ప్రిసైడింగ్ అధికారులు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## ఇండిపెండెంట్అభ్యర్థిగా వట్టికోటి శిరీష నామినేషన్

కనగల్, మేజర్ న్యూస్: స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా శిరీషను అత్యధిక మెజార్టీతో గెలిపించిఅభివృద్ధికి బాటలు వేయాలని పొట్టి కోటి దుర్గ అన్నారు. మండలంలోని చిన్న మాదారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా వట్టి కోటి శిరీష శుక్రవారం నామినేషన్ వేశారు.

## పూలే ఆశయాలు దేశానికి ఆదర్శం



తిరుమలగిరి, మేజర్ న్యూస్ : జ్యోతి రావు పూలే ఆశయాలు భారత దేశానికే ఆదర్శం అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతి రావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా తిరుమలగిరి చౌరస్తా లో పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.భారతదేశంలో బహుజనులంతా విద్యావంతులై, చైతన్యవంతులై, జ్ఞానవంతులై రాజకీయలు చేస్తున్నారంటే మహాత్మ జ్యోతిరావు పూలే కృషి అని అన్నారు. ఈ కార్యక్రమం లో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సొజు నరేష్, మీడియా ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య,కృష్ణ, సుధాకర్, శోభారాణి,ఇటుకల చిరంజీవి,బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాలిస్తే వచ్చే నష్టాల పై అవగాహన



ఆలేరు, మేజర్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని మందనపల్లి గ్రామంలో రైతులకు వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణ రెడ్డి హాజరై మాట్లాడుతూ వరి కొయ్యలకు నిప్పు పెడితే భూమి సారాన్ని కోల్పోతుందని,అలాగే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు.భూమిలో ఉండే కోటానుకోట్లు సూక్ష్మజీవులు నశించి భూములు నిస్సారమవుతున్నాయని తెలిపారు.పొగ కారణంగా వాయు కాలుష్యం పెరిగి,ప్రజలకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఏ.ఈ.ఓ సాకేరా,ఎఫ్.పీ.ఓ డైరెక్టర్ స్వామి,మహేష్ ,మంజులతో పాటు మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బార్డర్ చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన ఆర్డీవో



ఆలేరు, మేజర్ న్యూస్: రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలు ఖచ్చితంగా జరుగుతున్నది. ఎటువంటి అక్రమ రవాణా , అనుచిత కార్యకలాపాలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణను బలోపేతం చేయడంలో భాగంగా కందిగడ్డ గ్రామపంచాయతీ శివారులోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బార్డర్ చెక్‌పోస్ట్ ను శుక్రవారం భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎన్నికల సమయంలో ధనం,మద్యం, బహుమతుల వంటి అక్రమ వస్తువుల రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,ప్రశాంతంగా సాగేందుకు ప్రతి చెక్‌పోస్ట్ వద్ద మరింత జాగ్రత్తగాపర్యవేక్షణ కొనసాగించాలని సిబ్బందికి సూచించారు.అవసరమైతే రాత్రి పగలు అన్ని సమయాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా,ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను వేగంగా, పూర్తిగా తనిఖీ చేసే విధంగా పనులను నిర్వహించాలని సూచించారు. చెక్‌పోస్టులో ఉన్న అధికారులు, పోలీసు సిబ్బంది చేపడుతున్న విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులతో పాటు పోలీసులు,చెక్‌పోస్ట్ బాధ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి



కోదాడ, మేజర్ న్యూస్: కోదాడ పట్టణ బారాస పార్టీ అధ్యక్షుడు షేక్ నయీమ్ అధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి నీ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ నయీమ్ మాట్లాడుతూ18 వ శతాబ్దంలో అనాటి పరిస్థితులు, అగ్రవర్ణాలు అవలంబిస్తున్న సాంఘీక దురాచారాల నుండి, సతీసహగమనం, బాల్య వివాహాలు, కుల వివక్షత లాంటి దురాచారాల నుండి అణగారిన వర్గాలను దూరం చేసి, వారి అభివృద్ధి కోసం విద్య ఒక్కటే మార్గం అని ఆలోచించి తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు విద్యను నేర్పించి ఆమె ద్వారా మహిళలకు విద్యను అందించి వారిలో సామాజిక చైతన్యాన్ని రగిలించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉండాలి




మిర్యాలగూడ, మేజర్ న్యూస్: గ్రామపంచాయతీ సర్పంచులు వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు సిపిఐ నాయకులు సిద్ధంగా ఉండాలనిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లుఅన్నారు . శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని వేములపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సిపిఐ మండల పార్టీ ముఖ్య కార్యకర్తలసమావేశంలో పాల్గొన్నారు. మండలంలోనిఅన్నపురెడ్డిగూడెం, తిమ్మారెడ్డిగూడెం,మంగాపురం ,గ్రామాలలో సంబంధిత వార్డులలో పోటీ చేసేందుకు అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నా రు. వేములపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా జిల్లా యాదగిరితో పాటు వార్డు సభ్యులను సిపిఐ పార్టీ తరపున ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, గ్రామ కార్యదర్శి పుట్టల నాగయ్య ,మంగాపురం కార్యదర్శి మద్దిరాల రంగా రెడ్డి, పుట్టల కృష్ణ, సుధాకర్ కత్తుల బిక్షం, బస్కొ పరమేష్ ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పీఎం శ్రీ పాఠశాల స్థాయి క్రీడా పోటీలు



కోదాడ, మేజర్ న్యూస్: పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్రీడలు శుక్రవారం తో ముగిశాయి. కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, ఆటల ద్వారా శారీరక మానసిక వికాసం జరుగుతుంది అన్నారు. పీఎం శ్రీ పాఠశాల స్థాయిలో కబడ్డీ ,కోకో, వాలీబాల్, రన్నింగ్ ,షాట్ పుట్ పోటీలలో బాల ,బాలికలు విభాగం లోఎంపిక చేయబడిన జట్టు విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పిడి సునీల్ కుమార్, పిఈటి రమాదేవి, పిఈటి కళ్యాణ్, సాయి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



చిట్యాల, మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ గుడి సెంటర్లో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు ,బెల్లి సత్తయ్య, రేముడాల లింగస్వామి, ఏర్పుల పరమేష్, ఇబ్రహీం,సిలువేరు శేఖర్ ,జిట్ట చంద్రకాంత్, గంటా శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

తిరుమలగిరి, మేజర్ న్యూస్:బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలనీ సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లన్న తెలిపారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా తిరుమలగిరి పూలే, అంబేద్కర్ చౌరస్తాలో పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ భారతదేశంలో బహుజనులంతా విద్యావంతులై, చైతన్యవంతులై, జ్ఞానవంతులై రాజకీయం చేస్తున్నారంటే ఆ మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే కృషి అని అన్నారు. . రాబోయే పార్లమెంటు సమావేశాల్లోనే కచ్చితంగా రా జ్యాంగ సవరణ చేసి అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్కటై బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ వర్తింపజేసే విధంగా చట్టం చేయాలని లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంబాబు, కొమ్మినేని సతీష్, కొత్తగట్టు



లలితమ్మ , కందుకూరి సోమన్న మాదిగ, పులిమామిడి సోమన్న, పులిమామిడి బిక్షం, కడెం మల్లయ్య మేస్త్రి, ఎండి ఖాసిం, బత్తుల శ్రీనివాస్, చేను శ్రీనివాస్, వంగారి బ్రహ్మం, పసునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు




**వలిగొండ, మేజర్ న్యూస్:** మండలకేంద్రంలో శుక్రవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భముగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్, మాల మహానాడు జిల్లాఅధ్యక్షుడు కుంచమల నాగేష్, రాపోలు పవన్ కుమార్, యాదగిరి, బత్తిని బాలరాజ్,సుదర్శన్, పిట్టల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలి



**మునగాల,మేజర్ న్యూస్:** తాడువాయి గ్రామపంచాయతీ కి పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి దేశ గాని నాగమ్మ యాదగిరి ని గెలిపించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పార్టీ కార్యకర్తలను ప్రజలను కోరినారు, శుక్రవారం తాడువాయి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ శాఖ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, పార్టీ నాయకులు గోపిని రామ్ రెడ్డి, మాతంగి వెంకన్న, శాఖ కార్యదర్శి ఎన్ మనోజ్, సిపిఎం పార్టీ నాయకులు జె శ్రీను, కె నాగయ్య, కె శేషయ్య, ఎం వెంకన్న, ఎం విజయ్, పుల్లయ్య, బి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రక్రియను పరిశీలించిన ఎస్పి చరణ్



**కనగల్, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పర్యవేక్షణ భాగంగా శుక్రవారం మండలంలోని చర్ల గ్రామం క్లస్టర్ ఆకస్మిక తనిఖీ చేవారు. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఏర్పాట్లు అడిగి తెలుసుకుని నామినేషన్ నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎలక్షన్ కమిషన్ నిబంధన పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను నిర్వహించే సంబంధిత అధికారులకు సహకరించాలనినల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కోరారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ డిఎస్పి శివరాంరెడ్డి, సిఐ ఆదిరెడ్డి , కనగల్ ఎస్సై రాజీవ్ రెడ్డి, కనగల్ మండల ఎంపీడీవో వేదరక్షిత , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

### .ప్రమాదానికి గురైన ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగి

**రామన్నపేట, మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో చిట్యాల బోనగిరి రహదారి లో గల దాబా ఎదురుగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ చిట్యాల మండలం వెలికట్టే గ్రామానికి చెందిన ఉయ్యాల ప్రదీప్ అనే వలిగొండ మండలం రెడ్ల రేపాక ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగి ద్విచక్ర వాహనంపై వస్తూ ఉండగా దాబా నుండి అకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చిన లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడం జరిగింది ఈ ప్రమాదంలో యువకుడికి కుడి కాలు విరిగి పోయినది. చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

**కనగల్, మేజర్ న్యూస్:** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని పొట్టి కోటి దుర్గ అన్నారు. మండలంలోని చిన్న మాదారం గ్రామంలో బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా వట్టి కోటి శిరీష శుక్రవారం నామినేషన్ వేశారు. అభివృద్ధి జరగాలంటే బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి వట్టి కోటి శిరీష అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పట్టి కోటి దుర్గా , మండల నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత జయంతి ఉత్సవాలు

**అనంతగిరి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో భగవద్గీత జయంతి ఉత్సవాలు గీతా మందిరంలో ఘనంగా నిర్వహించనున్నట్లు గీత మందిరం అధ్యక్షుడు సిలువేరు లింగమూర్తి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మందిరంలో భగవద్గీత బుర్రకథ తోపాటు ఉచిత వైద్య సేవలు, హై స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన గురువు సత్యనారాయణ రెడ్డి తో ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. భగవద్గీత జయంతి ఉత్సవాలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దీక్షా దివస్ కు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలి

**మునగాల,మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే దీక్షా దివస్ పార్టీ కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షుడు తొగర్ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సూర్యాపేట పట్టణంలోని బతుకమ్మ ఘాట్ వద్ద దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలి పారు,పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.



## వరి కొయ్య కాలును, గడ్డిని కాల్చొద్దు



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల కేంద్రంలో వరి కోయ కాలును, గడ్డిని కాలుస్తున్న రైతుల పొలాలను శుక్రవారం పరిశీలించి, రైతులకు వరికి కొయ్యకలు, గడ్డి కాల్చడం వల్ల జరిగిన నష్టాలను, అలాగే వాటిని లాభదాయకంగా ఉపయోగించుకునే పద్ధతుల గురించి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి రైతులకు తగు సూచనలు చేశారు.రైతు అన్నదాతలు పంట కోసిన తర్వాత పొలాల్లో మిగిలిన కొయ్యకాలును, వరి గడ్డిని కాలుస్తారని ఈ పద్ధతి వల్ల నేలకి, పంటకి, మన ఆరోగ్యానికి ఎంతో భారీ నష్టం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, రమ్య, భవాని, మహిత రైతులు వెంకట్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హరిలాల్ కుటుంబ సభ్యులను పరామర్శ



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ మండలంలోని శేరిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బతాండకు చెందిన రామావత్ హరిలాల్ మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో రామావత్ హరిలాల్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబానికి పరామర్శించి,భరోసా కల్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్ వారితో పాటు మాజీ సర్పంచ్ తుల్చ్యా నాయక్,గోపాల్ సింగ్,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డివో



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా సర్పంచ్ లు, వార్డు మెంబర్ లకు రెండవ రోజు కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియలో భాగంగా తొండ క్లస్టర్ ను సూర్యాపేట జిల్లా ఆర్డివో వేణుమాధవ్, ప్రొబేషనరి డిప్యూటీ కలెక్టర్ లు రవితేజ, కాలం అనూష లు పరిశీలించారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సర్పంచ్ అభ్యర్థిగా జీడిమెట్ల జానీ నామినేషన్



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని చీకటిమామిడి గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా బీజేపీ పార్టీ తరుపున జీడిమెట్ల జానీ శుక్రవారం రోజున నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడుజిల్లా అధ్యక్షులు కర్నాటి లింగయ్య, జిల్లా నాయకులు అనంత నగేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల సాయి, చింత లింగయ్య, పులకర నరసింహ, పాలకూరి నరేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షణికావేశానికి వెళ్లి కేసుల పాలుకావొద్దు

## ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్ః సర్పంచ్ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సమస్యాత్మక గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ, సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎమ్మార్వో కృష్ణ, ఎండివో రవిలతో కలిసి యర్కారం గ్రామంలో అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు, ఎన్నికలు సజావుగా సాగేలా ఎన్నికల సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో ప్రజలతో మాట్లాడి ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పౌరులు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి పోలీస్ శాఖ పూర్తి భద్రత, రక్షణ కల్పిస్తుంది, ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి అని తెలిపారు, ఎన్నికల నిర్వహణకు ఐదు అంచల పోలీసు భద్రత ఉంటుంది అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని కోరారు, వర్గ విభేదాలకు పోయి గొడవలు పెట్టుకోవద్దని ప్రతి ఒక్కరు కలిసిమెలిసి సమన్వయంతో మెలగాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలుగా ఉన్న గ్రామాల యొక్క చరిత్ర మారాలని భవిష్యత్తులో ప్రశాంత గ్రామాలుగా పోలీస్ రికార్డులలో నమోదు కావాలని కోరారు. ప్రజల ఓట్లను ప్రభావితం చేసేలా డబ్బు, బహుమతులు, మద్యం, ఇతర ఉచితాలు పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల రోజు ముందు 44 గంటల నిబంధనలను అమలులోకి వస్తాయని ఈ సమయంలో అనుమానాస్పదంగా ప్రవర్తించకూడదని అన్నారు. ప్రచారాన్ని సమయపాలనతో చేయాలని అన్నారు. ఎన్నికల నిబంధనలను ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎవరైనా అతి ప్రవర్తనకు వెళ్ళినట్లయితే అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమ రవాణా నిరోధం కోసం 24 గంటలకు తనిఖీలు ఉంటాయి అన్నారు. అంతరాష్ట్ర చెక్ పోస్ట్ లలో పటిష్ట నిఘా ఉంచాం అన్నారు. ఆకస్మిక తనిఖీలకు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేశాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యపేట సబ్ డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్సైలు బాలు నాయక్, శ్రీకాంత్, సిబ్బంది అన్నారు.

## బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలని బీసీ సంక్షేమ జిల్లా గౌరవ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహం వద్ద జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు సముచిత స్థానాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు దాసరి వెంకన్న, బండ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు, భారత్, నగేష్, వెంకన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గణిత ఉపాధ్యాయురాలుగా మారి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. శుక్రవారం మండలాన్ని ఆకస్మికంగా సందర్శించిన అనంతరం బాలికల పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. అధ్యాపకుల విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన సిలబస్ లో నుంచి విద్యార్థులను కలెక్టర్ ప్రశ్నలు అడిగారు. వసతి గృహంలో మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థి దశ నుండి కష్టపడి చదివేతత్వాన్ని అలవర్చుకోవాలని వారికి సూచించారు. చదువుకోడానికి మంచి వాతావరణం అన్ని వసతులు ఉన్నాయని విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకు వెళ్లాలన్నారు. బాలికల పాఠశాలలో ఒక విద్యార్థి జన్మదినాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భోజనం మెనూ ప్రకారం నిర్వహించాలని విద్యార్థులకు మంచి ఆహారం అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీవో మునయ్య ఉన్నారు.

## దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** భారత రాష్ట్ర సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాకేంద్రంలోనిర్వహించనున్న దీక్ష దివస్ కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ శ్రేణులు, అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో దీక్ష దివస్ కార్యక్రమం విజయవంతం పై పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడారు.కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్, ఎండి మగ్దూంపాషా, ఎండి మాజీద్ ,ఎండి షోయబ్, పూనాటి లక్ష్మీ నారాయణ, పెండ్యాల పద్మ, గుడిసె దుర్గాప్రసాద్, పశ్య శ్రీనివాస్ రెడ్డి,మన్నెం శ్రీనివాసరెడ్డి , సందేశి ఆంజనేయరాజు, పెరుమాళ్ళ ధనమ్మ, ఎర్రమళ్ళ దినేష్, ఎండి ఇమ్రాన్ , జిడిఆర్ జానీ, హబీబ్ ,పద్మశెట్టి కోటేశ్వరరావు, బల్లెం అయోధ్య ,సాదినేని శ్రీనివాసరావు, వింజం శ్రీధర్, అంజయ్య, నర్రా ముకేశ్ చౌదరి, రెడ్డబోతు సంతోష్ రెడ్డి ,బొడ్డునందకిషోర్ ,ఎలుగుబెల్లి నాగరాజు, తీరందాసు విష్ణు,ఐలేనిరామకృష్ణ ,నరేష్ ,మస్తాన్ ,దోనేటి సైదులు, కనకయ్య,ఈశ్వరచారి ,గంగుల బిక్షం యాదవ్, దైద వెంకటేష్, తేలుకుంట్ల శేఖర్ ,డివిపి సుబ్బారావు, ఆసిమ్,రమావత్ చంటి నాయక్, నేరేళ్ళ శివ ,వడ్డేపల్లి శ్రీను ,నాంపల్లి ఏసు, గయాస్, ఫయాజ్ కోలా నాగరాజు , దైద నగేష్ ,పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిక



**ఆత్మకూరు(ఎం), మేజర్ న్యూస్:** మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల గణేష్ కుటుంబ సభ్యులతో బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో కుమ్మరి కుంట్ల మమత కుమ్మరి కుంట్ల ఉదయ్ బీజేపీ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్,బూత్ అధ్యక్షులు కోల సోమేశ్, మండల నాయకులు చామకూర శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం



**దేవరకొండ, మేజర్ న్యూస్:** శుక్రవారం దేవరకొండ పట్టణంలోని గ్రంథాలయంలో 3.20 లక్షల రూపాయల వ్యయంతో "సంజీవిని ఐటీఐ" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రజా ప్రతినిధులు,పట్టణ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన శాసన సభ్యులు బాలు నాయక్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,పట్టణ అధ్యక్షులు యూనిస్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సైదులు,శ్రీశైలం యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్,శ్రీను నాయక్, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ సెంటర్లు తనిఖీ

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా తొండ క్లస్టర్ లో నామినేషన్ దాఖాలు ప్రక్రియను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.హుస్సేన్, జిల్లా నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్ లు పరిశీలించారు. అభ్యర్థులతో ఎన్నికల ఖర్చులను సక్రమంగా నిర్వహించేలా చూస్తూ , రిజిస్టర్ లో రోజువారీగా ఖర్చులని నమోదు చేస్తూ సంబంధిత రిటర్నింగ్ అధికారి చేత దృవీకరింపజేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంసీసీ నోడల్ అధికారి వీరారెడ్డి , ఎంపీడీఓ లాజర్ , క్లస్టర్ రిటర్నింగ్ అధికారి బాలు నాయక్ , మాస్టర్ ట్రైనర్లు అశోక్ రెడ్డి , సైదులు , జూనియర్ అసిస్టెంట్ జిలాని , కార్యదర్శి యాకుబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ



**చండూరు,మేజర్ న్యూస్ః** తెలంగాణరాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్‌యూటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఆదివారం నుండి తిప్పర్తి మండల కేంద్రంలో జరుగునున్నాయని ఈ సమావేశాల ప్రారంభ సభకు ఉపాధ్యాయులు విద్యా అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని టీఎస్‌యూటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చండూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాంపల్లి సైదులు పెండింగ్ గంగాధర్ లు పిలుపునిచ్చారు.నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు విజయవంతం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండూరు నందు చండూరు ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ కోటేశ్వర్ రెడ్డి ఆవిష్కరించబడింది.ఈ సమావేశాలకు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి .టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె జంగయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో టీఎస్‌యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన సైదులు, ఉపాధ్యక్షురాలు కత్తుల మమత, కార్యదర్శులు సతీష్, గిరి, ప్రభావతి, సంతోష, ప్రవీణ, శ్వేత పాల్గొనినారు.